ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 09.10.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశ డిజిటల్ పర్యావరణ వ్యవస్థ ఆవిష్కరణ, సమ్మిళితకు ప్రపంచ ప్రమాణాలను నిర్దేశిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. భారత్, యుకేలు ఫిన్ టెక్ రంగంలో సహజ భాగస్వాములని, ప్రపంచ నాయకులుగా ఉన్నారని బ్రిటన్ ప్రదానమంత్రి కీర్ స్టార్మర్ అన్నారు.
3. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగలేవని, ఉగ్రవాదం, వాణిజ్యం అలాగే నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఉగ్రవాదంపై భారత్ వైఖరిని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు.
4. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ ఈరోజు న్యూఢిల్లీలో "పొగాకు రహిత యువత ప్రచారం 3.0" ను ప్రారంభించారు.

-------------------

**REV. EVE. PM-UK**

భారతదేశ డిజిటల్ పర్యావరణ వ్యవస్థ ఆవిష్కరణ, సమ్మిళితకు ప్రపంచ ప్రమాణాలను నిర్దేశిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సాయంత్రం ముంబైలో జరిగిన బౌగోలిక ఆర్థిక సాంకేతికత ఉత్సవం గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025ను ఉద్దేశించి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. సాంకేతికత ప్రజాస్వామ్యీకరణ కారణంగా సాంకేతిక సమ్మిళిత సమాజాలలో భారత్ ఒకటిగా మారిందని అన్నారు. ప్రతి నెలా UPI ద్వారా 25 లక్షల కోట్ల రూపాయల విలువైన 20 బిలియన్ లావాదేవీలు మనదేశంలో జరుగుతున్నాయని ప్రధానమంత్రి అన్నారు.

**S/B- PM Modi**

గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌ను ఉద్దేశించి యునైటెడ్ కింగ్‌డమ్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ మాట్లాడుతూ, UK, భారత్ లు ఫిన్‌టెక్‌లో సహజ భాగస్వాములని, ప్రపంచ నాయకులుగా ఉన్నారని అన్నారు. భారత్-UK స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా రెండు దేశాల స్థూల దేశీయోత్పత్తి పెరుగుతుందని అన్నారు. ఈ ఒప్పందాన్ని రెండు దేశాలకు భారీ విజయంగా ఆయన అభివర్ణించారు.

**S/B- PM Starmer**

**NSD**

-----------------

**RAJNATH-AUSTRALIA**

ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగలేవని అంటూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఉగ్రవాదంపై భారత్ వైఖరిని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం, వాణిజ్యం అలాగే నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని అన్నారు. ఆస్ట్రేలియాలో అధికారిక పర్యటనలో భాగంగా కాన్‌బెర్రాలో ఆ దేశ రక్షణ శాఖ మంత్రి రిచర్డ్ మార్లెస్‌తో విస్తృత ద్వైపాక్షిక సమావేశం జరిపిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్-ఆస్ట్రేలియా సంబంధాలకు లోతైన సాంస్కృతిక సంబంధాలు పరస్పర ప్రజాస్వామ్య విలువలు ఆధారంగా ఉన్నాయని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా రక్షణ సహకారంలో గణనీయమైన విస్తరణ జరిగిందని చెప్పారు.

**NSD**

-----------------

**HOME MINISTER - KASHMIR**

ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో కేంద్ర హోం మంత్ర అమిత్ షా జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా పరిస్థితిని సమీక్షించారు. ఉగ్రవాద రహిత జమ్మూ కాశ్మీర్ లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం గట్టి కృత నిశ్చయంతో ఉందని అమిత్ షా పునరుద్ఘాటించారు. భద్రతా సంస్థల దృఢ సంకల్ప కృషి కారణంగా జమ్మూ కాశ్మీర్‌లో మన శత్రువులను పెంచి

పోషించిన ఉగ్రవాద వ్యవస్థ దాదాపుగా నిర్వీర్యం అయిందని అమిత్ షా అన్నారు. ఈ కృషిని కొనసాగించడానికి అవసరమైన అన్ని వనరులను అందించడం కొనసాగిస్తామని హోంమంత్రి హామీ ఇచ్చారు.

**NSD**

------------------

**RIJIJU-PHD CHAMBER**

దేశాన్ని అభివృద్ధి చెందిన సంపన్న దేశంగా మార్చడానికి పోటీతత్వ సమాఖ్యవాదం సరైన విధానం అని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన పిహెచ్‌డి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 120వ వార్షిక సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన ద్వారా రాష్ట్రాలకు సాధికారత కల్పించారని అన్నారు. కేంద్ర నిధులతో నడిచే అనేక పథకాలను స్థానికంగా అమలు చేసేందుకు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు బదిలీ చేశామని రిజిజు అన్నారు. జాతీయ వృద్ధికి స్థానిక స్థాయిలో అభివృద్ధి జరగడం చాలా కీలకమని రిజిజు చెప్పారు.

**NSD**

------------------

**TOBACCO**

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ ఈరోజు న్యూఢిల్లీలో "పొగాకు రహిత యువత ప్రచారం 3.0" ను ప్రారంభించారు. 60 రోజుల ఈ జాతీయ ప్రచారం - పొగాకు వాడకం వల్ల కలిగే దుష్ ప్రభావం పట్ల పిల్లలు, యువతకు అవగాహన కల్పించడం, పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని అరికట్టడంలో వారికి మద్దతు ఇవ్వడం, పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థలలో - ఆరోగ్యం, సంక్షేమం, మన దేశ సంస్కృతిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా అనుప్రియా పటేల్ మాట్లాడుతూ...

**BYTE - ANUPRIYA PATEL**

**NSD**

------------------

**VAISHNAW-VADNAGAR**

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు గుజరాత్ మెహ్సానాలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వస్థలమైన వాద్నగర్‌ను సందర్శించారు. వాద్నగర్ రైల్వే స్టేషన్‌లోని కెఫెటేరియా, ఇతర సౌకర్యాలను వైష్ణవ్ పరిశీలించారు. అంతకుముందు, అహ్మదాబాద్‌లోని సబర్మతి రైల్వే స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులను వైష్ణవ్ పరిశీలించారు.

**NSD**

-----------------

**CHOUHAN-DHAN DHANYA KRISHI**

న్యూఢిల్లీలో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజనను, పప్పుధాన్యాలలో ఆత్మనిర్భరత మిషన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం ప్రారంభించనున్నారు. వ్యవసాయం శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... మన దేశం ఇప్పటికే గోధుమ, వరి ఉత్పత్తిలో స్వయం సమృద్ధిగా ఉండగా, ఇకపై పప్పుధాన్యాలలో కూడా స్వయం సమృద్ధిగా మారుతుందని అన్నారు. దేశంలో పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం పెరుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కింద ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యతను ప్రోత్సహించడం, నీటిపారుదల నిల్వను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

**NSD**

-----------------

**BIRLA- AI**

సాంకేతిక పరిజ్ఞానం వాడకం ద్వారా డిజిటల్ అంతరాన్ని తగ్గించి, బాధ్యతాయుతంగా కృత్రిమ మేధస్సును నైతికంగా వినియోగించుకోవడాన్ని ప్రోత్సహించాలని కామన్వెల్త్ దేశాల పార్లమెంటు సభ్యులను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరారు. బార్బడోస్‌లో జరిగిన 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సంఘం సమావేశంలో జరిగిన కార్యశాలకు అధ్యక్షత వహించి బిర్లా మాట్లాడుతూ... సహకారం, జ్ఞాన భాగస్వామ్యం ద్వారా, సాంకేతిక పరిజ్ఞానం అనేది ఒక అడ్డంకిగా కాకుండా ఒక వంతెనగా మారుతుందని అన్నారు.

**NSD**

-----------------

**WOMENS CRICKET**

మహిళల వన్డే ప్రపంచ కప్ క్రికెట్ లో భాగంగా విశాఖపట్నంలో భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య మ్యాచ్ జరుగుతోంది. మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉండగా, వర్షం కారణంగా ఆలస్యమైంది. దక్షిణాఫ్రికా జట్టు టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకుంది. కడపటి వార్తలు అందే సమయానికి భారత్ 45 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 197 పరుగులు చేసింది.

**NSD**

----------------------

**IMD-WEATHER**

కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్, అస్సాం, మేఘాలయ, కర్ణాటక, కేరళ, మాహే, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో కూడా రాబోయే 2 రోజుల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని IMD తెలిపింది.

**NSD**

-----------------

**BS DP-I 09.10.2025**

**REV. EVE. PM-UK**

Prime Minister Narendra Modi said that country's digital ecosystem is setting global standards for innovation and inclusion. Addressing the Global Fintech Fest 2025 in Mumbai this evening, Mr. Modi said, India is one of

the most technologically inclusive societies due to democratisation of technology. He said, the country is witnessing 20 billion transactions worth 25 lakh crore rupees through UPI every month.

**(S/B- PM Modi)**

Addressing the Global Fintech Fest, United Kingdom Prime Minister Keir Starmer said that UK and India are natural partners and global leaders in fintech. He said, India-UK Free Trade Agreement will boost GDP of both countries. He termed this agreement a huge win for both nations.

**(S/B- PM Starmer)**

Earlier, Prime Minister Narendra Modi addressed the CEO Forum alongside his UK counterpart, Keir Starmer. Speaking on this occasion, Mr. Modi said, this year has turned out to be a great one, strengthening the stability of India-UK relations amid global uncertainty. He said, new possibilities of cooperation are emerging between the two countries in sectors like telecom, AI, biotech, quantum, semiconductors, cyber, and space.

**(S/B- PM Modi)**

Earlier, Prime Minister Narendra Modi and his United Kingdom counterpart Keir Starmer held a wide ranging talks including technology, defence, Artificial Intelligence, sustainable development, renewable energy and others. A delegation level talk was held between the two leaders in Mumbai.

Addressing a joint press briefing with UK Prime Minister Keir Starmer in Mumbai this afternoon, Mr. Modi said both the nations are committed to global stability and economic progress. Highlighting the importance of India-United Kingdom Comprehensive Economic and Trade Agreement, Mr. Modi said, it will create new job opportunities for youth and expand trade between the two nations. He said the presence of the business delegation to India made the visit even more special and illustrated the strong potential of India-UK ties.

**(S/B- PM Modi)**

UK Prime Minister Keir Starmer said that India and UK are building a modern partnership focussed on the future. Calling the India-UK Comprehensive Economic and Trade Agreement a breakthrough moment, Mr. Starmer said, slashing tariffs, and increasing access to each other's markets will drive growth and create jobs avenues.

**(S/B- PM Starmer)**

**Bhupendra/Prathana/1641**

**BHUPENDRA EP-I**
**09.10.2025**
**HOME MINISTER - KASHMIR**

Home Minister Amit Shah today chaired a high-level meeting in New Delhi to review the security situation in Jammu and Kashmir. Mr Shah reaffirmed government's unwavering commitment to achieving the goal of a terrorism-free Jammu and Kashmir. He said that the terrorist network nurtured by enemies of the nation in Jammu and Kashmir has been almost crippled due to the determined efforts of the security agencies. The Home Minister also assured that all necessary resources will continue to be provided to sustain these efforts. He said that security forces will continue to have full freedom of action to crush any attempt to threaten peace and security in the region.

The Home Minister appreciated the steps taken by the Union Territory administration and security agencies following the Pahalgam terror attack, which have helped strengthen the overall security scenario in Jammu and Kashmir. He emphasized the vital role of all security agencies in working in a coordinated and vigilant manner to eliminate terrorism from the region. He further said that with the onset of winter, security forces must remain fully prepared to ensure that terrorists do not exploit snowfall to infiltrate across the border.

The meeting was attended by Lieutenant Governor of Jammu and Kashmir, Manoj Sinha, Union Home Secretary, Director of Intelligence Bureau, Chief of Army Staff and the Chief Secretary and Director General of Police of Jammu and Kashmir among others.

**Suparna/1749 hrs**

**BHUPENDRA::LAXMI EP-I**
**09.10.2025**

**VAISHNAW-VADNAGAR**

Railways Minister Ashwini Vaishnaw today visited Vadnagar, the hometown of Prime Minister Narendra Modi in Mehsana. Mr. Vaishnaw inspected the cafeteria and other facilities at Vadnagar railway station. Earlier, Mr. Vaishnaw inspected the redevelopment works at Sabarmati Railway Station in Ahmedabad.

**PRAVESH ADIACHA/AHMEDABAD/MAIL/1746 HRS.**

**BS EP-I 09.10.2025**

**BIRLA- AI**

Lok Sabha Speaker Om Birla has urged the parliamentarians of Commonwealth nations to promote responsible and ethical use of Artificial Intelligence while bridging the digital divide with the use of technology. He said this while chairing a workshop at the 68th Commonwealth Parliamentary Association Conference in Barbados. Mr Birla said that through cooperation and knowledge-sharing, it can be ensured that technology becomes a bridge, not a barrier. He also highlighted that technological progress and application of e-Parliament has brought about major transformative shifts in the functions of India's parliamentary democracy.

Speaking about upcoming digital initiatives, Mr Birla said, real-time AI translation systems like Sansad Bhashini will allow every Member of Parliament to communicate in their own language. He said, under the Digital Sansad initiative, the Parliament has developed an integrated digital ecosystem which connects Members of Parliament, Ministries, and citizens through a single digital platform. He said that India has become the second-largest 5G market in the world, and active efforts are underway on 6G as well.

The Lok Sabha Speaker further said that Unified Payments Interface (UPI) has turned digital payments into a mass movement. He added that over one million citizens are being imparted free AI training to promote AI awareness and innovation, to make digital connectivity affordable, inclusive, and people-centric.

**<><>RISHU/PRIYA/ANUPAM/1620**

**BS EP-I 09.10.2025**

**CHOUHAN-DHAN DHANYA KRISHI**

Prime Minister Narendra Modi will launch the PM Dhan Dhanya Krishi Yojana and Mission for Aatmanirbharta in Pulses on Saturday in New Delhi. Briefing media in New Delhi today, Agriculture and Farmers' Welfare

Minister Shivraj Singh Chouhan said, country is self reliant in wheat and rice production but now, the country will also become self reliant in pulses. He stressed that area under pulses cultivation will be increased in the country. The Minister said that under the PM Dhan Dhanya Krishi Yojana scheme is aimed to enhance productivity, promote crop diversification, improve irrigation and storage.

**<><>RAHISUDDIEN/ANUPAM/1550**

**BHUPENDRA EP-I 09.10.2025**

**RIJIJU-PHD CHAMBER**

Parliamentary Affairs Minister Kiren Rijiju has said that competitive federalism is the perfect approach to make country a developed nation. Addressing the gathering at 120th Annual Session of PHD Chamber of Commerce and Industry in New Delhi, he said, Prime Minister Narendra Modi has empowered the states through good governance. Mr. Rijiju said that several centrally funded schemes have now been transferred to state governments for local implementation. The Minister said that development at the local level is the key to national growth.

**<><><>SAUMYA/1600HRS**

**BHUPENDRA EP-I**
**09.10.2025**
**RAJNATH-AUSTRALIA**

Defence Minister Rajnath Singh today reiterated India’s stand against terrorism, emphasising that terror and talks cannot go together. He stressed that terror and trade, and water and blood cannot flow together. The Minister made these remarks while holding a wide-ranging bilateral meeting with his Australian counterpart Richard Marles in Canberra during his official visit to Australia.

Mr Singh underlined the deep-rooted cultural ties and shared democratic values that underpin India-Australia relations, noting that the Comprehensive Strategic Partnership has witnessed significant expansion in defence cooperation. The talks culminated with the signing of three key

agreements, including an Agreement on Information Sharing, Submarine Search and Rescue Cooperation and Terms of Reference on the establishment of Joint Staff Talks.

Both sides reaffirmed their shared commitment to deepening defence cooperation across a wide spectrum, including military exercises, maritime security, defence industry collaboration and joint research in science and technology.

**<><>PALLAVI/1601 HRS**

**MANOGYAN DP-I**
**09.10.2025**
**IMD-WEATHER**

India Meteorological department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over South Interior Karnataka and Tamil Nadu Puducherry and Karaikal today. Parts of Andhra Pradesh, Assam, Meghalaya, Coastal Karnataka, Kerala, Mahe, Nagaland, Manipur, Mizoram, Tripura and Odisha are also expected to receive moderate to heavy rainfall during the next 2 days. IMD further predicted thunderstorms and lightning today in parts of Coastal Andhra Pradesh, Karnataka and Telangana.

**PRIYA/1340HRS**